

# ష్!
# పుకారులొద్దు !

ఆశిష్ రాయిచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే

ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ & ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ సింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: జూన్ 2015
తెలుగు అనువాదం - డిజిటల్ విడుదల ఆగస్టు 2020

Contact Information:
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block, Kalyan Nagar, Bangalore 560 043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: apcwo.org

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.
Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.
Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం
మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి apcwo.org/give వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా
ఆల్ పీపుల్స్ చర్చి నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# విషయసూచిక

1. ష్… పుకారులొద్దు! .......... 1
2. పుకారులను ఎదుర్కొనే సాధారణ పరిస్థితులు .......... 6
3. పుకారుల వలన దుష్పరిణామాలు .......... 11
4. పుకారుల పట్ల దేవుని వ్యతిరేక వైఖరి .......... 14
5. పుకారులను ఎలా నియంత్రించాలి? .......... 16

# 1. ష్... పుకారులొద్దు!

బైబిల్లో 15వ కీర్తన దావీదు రాసినది. ఎవరైతే దేవునితో సన్నిహిత సంబంధం కలిగి, ఆయన సన్నిధిలో నివసిస్తూ, ఆయన్ని ఆరాధిస్తూ ఉండగలుగుతారో ఆ వ్యక్తి గురించి వివరిస్తుంది.

కీర్తన 15:1-5
1 యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు? నీ పరిశుద్ధ పర్వతము మీద నివసింప దగిన వాడెవడు?
2 యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచు హృదయపూర్వకముగా నిజము పలుకువాడే.
3 అట్టివాడు నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడు చేయడు, తన పొరుగువాని మీద నింద మోపడు.
4 అతని దృష్టికి నీచుడు అసహ్యుడు. అతడు యెహోవాయందు భయభక్తులు గల వారిని సన్మానించును అతడు ప్రమాణము చేయగా నష్టము కలిగినను మాట తప్పడు.
5 తన ద్రవ్యము వడ్డికియ్యడు నిరపరాధిని చెరుపుటకై లంచము పుచ్చుకొనడు. ఈ ప్రకారము చేయు వాడు ఎన్నడును కదల్చబడడు.

అటువంటి వ్యక్తికి ఉండే అనేక లక్షణాల గురించి ఈ కీర్తన ప్రస్తావించినా, మనం 3వ వచనం మీద దృష్టి పెడదాం:

కీర్తన 15:3
అట్టివాడు నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడు చేయడు, తన పొరుగువాని మీద నింద మోపడు.

పుకారులు, చాడీలు చెప్పడం, ఇతరుల గురించి చెడుగా మాట్లాడడంలాటి పాపాలు మనం చాలాసార్లు తేలిగ్గా తీసుకుంటాం. కాని ఇవే నిజానికి దేవునితో మన సంబంధాల మీద ప్రభావం చూపుతాయి. ఈ పాపాలే దేవునికి మన ఆరాధనను, ఆయనతో సహవాసాన్ని, మనం ఆయన సన్నిధిని అనుభవించడాన్ని ఆటంకపరుస్తాయి.

## పుకారులు అంటే ఏమిటి?

డిక్షనరీలో పుకారులు అంటే, “ఇతరుల గురించి ఊరికినే చేసే వ్యర్థ సంభాషణ లేక నివేదిక. ఇందులో వాస్తవాలుగా ధృవీకరించని ఓ రకమైన సమాచారం ఇమిడి ఉంటాయి” (ఆక్స్ ఫోర్డ్ లర్నర్స్ డిక్షనరి). పుకారు అంటే ఓ రకమైన కాలక్షేప సంభాషణ, ప్రత్యేకంగా ఇతరుల వ్యక్తిగత, రహస్య విషయాల గురించి మాట్లాడుకోవడం. ఇది మనుషుల గురించిన తప్పుడు సమాచారాన్ని వ్యాపింపచేయడం.

ఈ పుస్తకంలో ఈ కింది పదాలను, ప్రతిదానికి అర్థంలో కొంత తేడా ఉన్నప్పటికి, ఒకదాని బదులు మరొకటి వాడతాం: పుకారులు, చాడీలు చెప్పడం, దూషణలు, వెన్నుపోటు, గుసగుసలాడడం, కొండెములు చెప్పేవాడు. ఎన్.కె.జె.వి. బైబిల్ "టేల్ బేరర్" అనే పదాన్ని చాటుగా అబద్ధం చెప్పేవానికి, కొండెములు చెప్పడం, అపనిందలు వేసేవానికి వాడింది. వాటిని ఒక దాని బదులు ఇంకొకటి మనం వాడినా, మనకు అర్థం అవ్వడం కోసం కొన్నిటిని క్లుప్తంగా వివరిద్దాం.

- *చాడీలు చెప్పడం* అంటే అక్కడ లేని వ్యక్తి గురించిన హానికరమైన చర్చ. వివరణ ఇవ్వడానికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ఒకరి పేరు ప్రతిష్ఠలకు హాని చెయ్యడం. ఆ పదంలో వర్ణించినట్టుగానే, వాళ్ళ వీపు వెనకాల కొరకడం.
- *వెన్నుపోటు పొడవడం* అంటే వాళ్ళతో స్నేహంగా ఉన్నట్టు నటిస్తూనే ఒకళ్లకి ద్రోహం చేసేలా విమర్శించే పని.
- *దూషణ* అంటే ఒకరి గురించి తప్పుడు, ప్రతికూల, హానికరమైన, పరువు నష్టం కలిగించే ప్రకటన లేక నివేదికను ఇవ్వడం.
- *కొండెగాడు* అంటే ఇతరుల తప్పులను అధికారికి నివేదించేవాడు. ఇది సాధారణంగా సమస్యను పరిష్కరించడానికి కాక వాళ్ళని ఇబ్బందిలోకి నెట్టే ఉద్దేశంతో చేసే పని.

దేవుడు, పాత నిబంధనలో తన ప్రజలలో సమాజ జీవితం గురించి ఉపదేశించినప్పుడు ఇలా చెప్పాడు:

నిర్గమ 23:1
లేనివార్తను పుట్టింపకూడదు, అన్యాయపు సాక్ష్యమును పలుకుటకై దుష్టునితో నీవు కలియకూడదు.

లేవీ 19:16
నీ ప్రజలలో కొండెములాడుచు ఇంటింటికి తిరుగకూడదు, నీ సహోదరునికి ప్రాణహాని చేయ చూడ కూడదు, నేను యెహోవాను.

లేవీ 19:16 (పవిత్ర గ్రంథం)
మీ ప్రజలలో ఎవరూ కొండెగాడుగా తిరగకూడదు, మీ పొరుగువాడు ప్రాణాపాయంలో ఉంటే మీరు నిర్లక్ష్యంగా నిలబడకూడదు. నేను యెహోవాను.

దురదృష్టవశాత్తు కొంతమంది పుకారులను, కొండెములు చెప్పడాన్ని ఆనందిస్తారు. అందువల్లే దానిలో మునిగిపోతారు. పుకారు కొంతమందికి "విలాసవంతమైన భోజనం" లాటిది. వాళ్ళు పుకారులను పుట్టించడం, ఇతరుల గురించి మాట్లాడడం ఆస్వాదిస్తారు. వాళ్ళకి ఓ గంట లేదా అంతకంటే ఎక్కువ సమయం ఈ ముచ్చటల్లో గడిపిన తర్వాత, కడుపు నిండినట్టు అనుకుంటారు. పుకార్లు ఒకని హృదయంలోకి ఇంకుతాయి. మనం

దీనివల్ల ఏమీ రాని తేలికపాటి చర్చఅని అనుకుంటాం. కానీ నిజానికి ఏదైతే వ్యర్థంగా మాట్లాడుకుంటారో అది మనుషుల మీద ప్రభావాన్ని చూపుతుంది.

సామెతలు 18:8
కొండెగాని మాటలు రుచిగల భోజ్యములు. అవి లోకడుపు లోనికి దిగిపోవును.

## పుకారులు కాని సంభాషణలు

మనం ఇతరుల గురించి తప్పకుండా మాట్లాడి, వాళ్ళ బలాలు బలహీనతల గురించి చర్చించి వారి వైఫల్యాలను అంచనా వేయాల్సిన సందర్భాలు ఉంటాయి. అయితే, ఇవి మంచి ఉద్దేశంతో, హానికరం కాని రీతిలో చేస్తే ఇవి పుకారులుగా ఎంచబడవు. కొన్ని ఉదాహరణలు పరిశీలించండి:

## సాధారణ చర్చ /ఎవరినీ కించపరచకుండా సమాచారం పంచుకోవడం

ఇక్కడ, నీ అనుభవాన్ని పంచుకోవచ్చు, నీ సమయాన్ని సరిగ్గా వెచ్చించినట్టు నువ్వు కనుగొన్నావేదా, ఆ సమావేశం ఫలితం సానుకూలమో ప్రతికూలమో దానికి సంబంధించిన ఇతర విషయాల గురించి చర్చించవచ్చు. అటువంటి పరిస్థితులలో నిజాయితీతో కూడిన నీ అంచనాని ఎవరినీ కించపరచాలనే ఉద్దేశం లేకుండా నువ్వు అందించావు.

## ఒక నిర్దిష్ట అనుభవాన్ని, ఇతరులు చెప్పిన లేదా చేసిన వాటిని కలిపి పంచుకోవడం

ఇక్కడ కూడా నువ్వు అనేక వివరాలు చెప్పొచ్చు కాని దానిలో నిమగ్నమైన వారెవ్వరికీ హాని చేసే ఉద్దేశంతో నువ్వు చేయలేదు.

## ఒక అనుభవాన్ని నైపుణ్యతతో అంచనా వేయడం లేక ఒక వ్యక్తిని గాని, పరిస్థితిని గాని విశ్లేషించడం

ఆయా ఆఫీసుల్లో ఇది తరచూ జరుగుతుంది. ఉదాహరణకు- నువ్వు ఒక అభ్యర్థిని ఇంటర్వ్యూ చేసి నివేదిక ఇస్తున్నప్పుడు, పనితీరుని అంచనా వేయడం, క్లిష్టమైన పరిస్థితిని పరిష్కరించడం మొదలైనవి. ఈలాంటి సందర్భాల్లో ఖచ్చితమైన అవగాహన కోసం నువ్వు నిజాయితీగా బలాలు, బలహీనతలు, మంచి, చెడులు చర్చిస్తావు.

## ఒక సంగతిని పరిష్కరించడానికి చూడడం

ఎక్కడైనా ఘర్షణ, సమస్యలు వున్న సందర్భంలో, తదుపరి చర్య కోసం న్యాయమైన ముగింపు లేదా నిర్ణయానికి రావడానికి వాటికి దారి తీసిన సంఘటనల పరంపరను, విషయాలను సమీక్షిస్తాం. మనం చేయాలని లేఖనాలు బోధించింది ఇదే: "మరియు నీ సహోదరుడు నీయెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగా ఉన్నప్పుడు అతనిని గద్దించుము; అతడు నీ మాట వినినయెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి. అతడు వినని యెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరిద్దరిని వెంటబెట్టుకొని అతని యొద్దకు పొమ్ము. అతడు వారి మాటయు విననియెడల అతనిని నీకు అన్యునిగాను సుంకరిగాను యెంచుకొనుము" (మత్తయి 18:15-17).

## అపరాధం, నైతిక వైఫల్యం లాటి విషయాన్ని పరిష్కరించవలసి వచ్చినప్పుడు

అటువంటి పరిస్థితులలో, మనం ఖచ్చితంగా దానిలో నిమగ్నమైన వారందరితో చర్చించి, చేసిన తప్పు గురించి మాట్లాడి, సరిచేసి సాధారణ స్థితిని తెచ్చే దిశగా పనిచేయాలి. మనం చేసిన తప్పుని దాచిపెట్టే ప్రయత్నం చేయము కాని గలతీ 6:1లో బోధించబడిన విధంగా సమస్యని పరిష్కరిస్తాం: "సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తానునూ శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టి వానిని మంచి దారికి తీసుకొని రావలెను." యాకోబు 5:16లో బోధించబడిన విధంగా పాపాన్ని, చేసిన తప్పును అంగీకరించాలి, పశ్చాత్తాపపడాలి: "మీ పాపములను ఒకనితో ఒకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్ధన చేయుడి."

## తప్పుని బహిర్గతం చేసి తద్వారా ప్రజలు దారి తప్పకుండ చేయడం

కొన్ని సమయాల్లో విషయాలను బహిరంగంగా పరిష్కరించి జరిగిన తప్పుని, తప్పు చేసిన వారిని బయటపెట్టాలి. మనం దీనిని ఇతరులను హెచ్చరించి, కాపాడే ఉద్దేశంతో చేస్తాం, తద్వారా వారు హాని, లేక ప్రమాదం నుండి తప్పించుకోవచ్చు. మన హృదయాలు తప్పు చేసిన వాళ్ళ పట్ల దయ, కరుణతో నిండి ఉండగా, వారు చేసిన తప్పుని ఇతరుల మేలు కోసం బహిర్గతం చేస్తాం. "నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారై యుండక వాటిని ఖండించుడి" (ఎఫెసి 5:11). "ఇతరులు భయపడు నిమిత్తము పాపము చేయువారిని అందరి యెదుట గద్దింపుము" (1తిమోతి 5:20).

పై పరిస్థితులన్నిటిలో అతి ముఖ్యమైన సూత్రం ఏంటంటే "ప్రేమ కలిగి సత్యము చెప్పుచు.." (ఎఫెసి 4:15)

# స్పందన

1. నేను నా సంభాషణలను నిశితంగా పరిశీలిస్తే, నేను ఎన్నిసార్లు పుకారులు పుట్టించి ఇతరుల గురించి చెడుగా మాట్లాడాను?
   - చాలా తరచుగా తరచుగా కొన్నిసార్లు అరుదుగా
2. ఎంత తరచుగా మనుషులు ఇతరుల గురించి చేదుగా మాట్లాడుతుంటే దానిని ఆపడానికి ప్రయత్నం చేయకుండా, వినడం మాని వెళ్లిపోకుండా, ఆనందిస్తాను?
   - చాలా తరచుగా తరచుగా కొన్నిసార్లు అరుదుగా

## 2. పుకారులను ఎదుర్కొనే సాధారణ పరిస్థితులు

మనం పుకారులను ఎదుర్కొనే కొన్ని సాధారణ పరిస్థితులను పరిశీలిద్దాం.

### సామాజికమైన పుకారులు

సాధారణంగా ఆయా కారణాలను బట్టి కలసి ఉన్న సమాజంలో, ప్రజలు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం వలన “వార్తలు” వ్యాప్తిచెందుతాయి. మనకు నివాస సముదాయాలు, సామాజిక సముదాయాలు ఇంకా మరెన్నో ఉన్నాయి. స్థానిక సంఘం కూడా ఒక సముదాయమే. ఇక్కడ  ప్రభువైన యేసు క్రీస్తు నందు విశ్వాసం, సహవాసం వలన చాలా మంది జనం కలసి ఉంటారు.

ఏ సమాజంలోనైనా ఒకరికొకరు సమాచారం పంచుకోవడం ఉంటుంది, ఉండక తప్పదు. ఇది చాలా అవసరం, దాని లాభాలు దానికున్నాయి.
ఉదాహరణకు, స్థానిక సంఘ సమూహం గురించి, బైబిల్ మనకు ఇలా చెప్తుంది:

రోమా 12:15
సంతోషించు వారితో సంతోషించుడి. ఏడ్చువారితో ఏడువుడి.

1 కొరింథీ 12:26
కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవము లన్నియు దానితో కూడ శ్రమపడును. ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవము లన్నియు దానితో కూడ సంతోషించును.

ఇది సాధ్యమైతే, ఒకరి మంచి చెడులు మరొకరు తెలుసుకోవలసిన అవసరం ఉంది. అప్పుడు మనం ఆనందిస్తాం, ఏడుస్తాం, మనం ఒకరినొకరు గౌరవించుకుంటాం, ఈ విషయాలన్నిటిలో కలసి ప్రయాణం చేస్తాం. మన జీవితాన్ని కలసి పంచుకుంటాం. అయితే, అలాటి వాటి గురించి పంచుకోవడం పుకార్లు, చాడీలు, అపనిందలు, వెన్నుపోటు, కొండెములు చెప్పడం లాటివి లేకుండా, మర్యాదగా జరగాలి.

ఆసక్తికరమైన సంగతి ఏంటంటే, మనం చాలా పత్రికల్లో స్థానిక సంఘం లేక స్థానిక విశ్వాసుల సమాజంలోని పుకారుల గురించి, వ్యర్థమైన మాటల గురించి చెప్పడం కనుగొంటాం.

పౌలు కొరింధు సంఘానికి లైంగిక అనైతికత గురించి రాసిన చోట వాళ్ళని పశ్చాత్తాపపడమని చెప్పి, వాళ్ళని దర్శించినప్పుడు మనుషులు చాడీలు చెప్పడం, గుసగుసలాడడం కనుగొని అందుకు చాలా ఆందోళన పడ్డాడు.

2 కొరింథీ 12:20-21
20 ఎందుకనగా ఒకవేళ నేను వచ్చినప్పుడు మీరు నాకిష్టులుగా ఉండరేమో అనియు
21 నేను మీకిష్టుడనుగా ఉండనేమో అనియు, ఒకవేళ కలహమును అసూయయు క్రోధములును కక్షలును కొండెములును గుసగుస లాడుటలును ఉప్పొంగుటలును అల్లరులును ఉండునేమో అనియు, నేను మరల వచ్చినప్పుడు నా దేవుడు మీ మధ్య నన్ను చిన్నబుచ్చునేమో అన్నియు, మునుపు పాపము చేసి తాము జరిగించిన అపవిత్రత జారత్వము పోకిరి చేష్టల నిమిత్తము మారుమనస్సు పొందని అనేకులను గూర్చి దుఃఖపడవలసి వచ్చునేమో అనియు భయపడుచున్నాను.

పౌలు ఎఫెసులో వున్న సంఘానికి అధ్యక్షుడైన తిమోతీకి రాస్తూ, యవ్వన విధవరాండ్రు అందరూ, వాళ్ళకి పనిలేకపోతే, పుకార్లలో మునగడం మొదలుపెట్టి, ఇతరుల విషయాల జోలికిపోవడం, అనవసరమైన విషయాల గురించి మాట్లాడడం చేస్తుంటారని చెప్పాడు.

1 తిమోతి 5:13
మరియు వారు ఇంటింట తిరుగులాడుచు, బద్ధకురాండ్రగుటకు మాత్రమేగాక, ఆడరాని మాటలాడుచు, వదరుబోతులను పరులజోలికి పోవువారు నగుటకును నేర్చుకొందురు.

అలాగే పౌలు థెస్సలోనికయలోని వాళ్లకి కూడా రాస్తూ, ఇతరుల పనిలో అతిగా జోక్యం చేసుకొనేవారిని గద్దించాడు. పుకార్లు, ఇతరుల గురించిన పనికిరాని మాటలు కూడా ఇందులో భాగమే. పౌలు అలాటి వాళ్ళని పని చెయ్యమని ఆజ్ఞాపించాడు.

2 థెస్స 3:11-12
11 మీలో కొందరు ఏ పనియు చేయక పరుల జోలికి పోవుచు, అక్రమముగా నడచుకొనుచున్నారని వినుచున్నాము.
12 అట్టివారు నెమ్మదిగా పని చేయుచు సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింప వలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరిట వారిని ఆజ్ఞాపూర్వకముగా హెచ్చరించు చున్నాము.

స్థానిక సంఘ సమాజాల్లో, ఏవైతే అధ్యాత్మిక విధానాలో వాటి ద్వారానే పుకార్లు పుడుతుంటాయి. సంఘస్తులు, సంఘ నాయకులు (అంటే కాపరులు మొదలైన వాళ్ళు) ఇద్దరూ పుకార్లు పుట్టిస్తూ వ్యాప్తి చేస్తున్నారు. స్థానిక సంఘ సమాజాల్లో పుకార్లు వ్యాప్తి చెందుతున్న కొన్ని సాధారణ మార్గాలు ఇక్కడ ఉన్నాయి:

## ప్రార్ధనా విన్నపాలు

సంభాషణ సాధారణంగా అధ్యాత్మిక ప్రకటనతో ఇలా మొదలవుతుంది: "ఓ, మనం నిజంగా... (వాళ్ళ పేర్లు ఇక్కడ వస్తాయి) గురించి తప్పకుండా ప్రార్ధన చెయ్యాలి." ఇక తర్వాత సంభాషణలో అంతా ఆ వ్యక్తిని గురించిన చెడు, పుకార్లు ఉండి, "ఇవన్నీ ప్రార్ధనలో ఉంచండి" అని చెప్పడంతో ముగుస్తుంది. మనం ఈ ప్రార్ధనా విన్నపం అనే ముసుగుని నిజానికి ఏదైతే పుకారో దాన్ని కప్పిపుచ్చడానికి వాడతాం. దీనిని ఆపాలి. దీనికి దూరంగా ఉండడానికి ఎంచుకుందాం.

## కాపరియొక్క మార్గదర్శకత్వం, ఉపదేశం

ప్రజలు, మన వద్దకు, అంటే కాపరులు అధ్యాత్మిక నాయకుల వద్దకు అధ్యాత్మిక సహాయం కోసం వస్తారు. అలా వచ్చినప్పుడు, వాళ్ళు చాలా సార్లు వారి వ్యక్తిగత పోరాటాలు, వైఫల్యాలు మొదలైనవి చెప్తారు. అలా వేరేవాళ్లతో చెప్పకపోవచ్చు. వాళ్ళు దీనిని విశ్వాసంతో, మంచి నమ్మకంతో పంచుకుంటారు. అయితే, చాలా మంది కాపరులు, అధ్యాత్మిక నాయకులు ఆ నమ్మకాన్ని వమ్ము చేసి ఇతరులతో సాధారణ సంభాషణలో వ్యక్తిగత సమాచారాన్ని బయటపెడతారు. ఇది అధ్యాత్మిక నాయకుల వల్ల జరిగినా గాని, వట్టి పుకార్లు తప్ప మరేమీ కాదు. దీన్ని తప్పకుండా ఆపెయ్యాలి. గోప్యంగా చెప్పిన దాన్ని గోప్యంగానే ఉంచాలి.

## ప్రముఖులతో ఉన్న అనుబంధం

కొన్ని సార్లు మనుషులు కొంత మంది సమర్ధవంతులైన నాయకుల పేర్లు, వుదాహరణకు ఓ సీనియర్ కాపరి, నాయకుడు లాటివారి పేరు వాడుకోడానికి ప్రయత్నిస్తారు. అంటే, తాము వాళ్ళకి దగ్గరి వాళ్ళమని, వాళ్ళతో దగ్గరి సంబంధం వున్నట్టు ఇతరులకు చూపించాలనే ప్రయత్నం చేస్తారు. ఏ వ్యక్తి యొక్క పేరుని వాడుకోవాలి అనుకొంటున్నారో అతని వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి ఇలాంటివి చేస్తారు. వాస్తవానికి, ఇతరులు దీనికి ముగ్ధులై, లోపలి సమాచారం ఇంతగా తెలిసిన ఈ వ్యక్తి ఆ సీనియర్ కాపరికి, నాయకునికి తప్పకుండా చాలా దగ్గరి వాడని అనుకుంటారు. నిజానికి ఇది పుకారు తప్ప మరొకటి కాదు. నువ్వు నిజంగా మీ సీనియర్ కాపరికి, నాయకునికి దగ్గరగా వున్న నిజమైన స్నేహితుడివైతే, అతని పేరుని వాడుకోవాలని చూడవు. అతని గౌరవాన్ని నీకోసం వాడుకోవాలని కోరుకోవు. వ్యక్తిగత విషయాలను బయటకి చెప్పేముందు చాలా జాగ్రతగా ఉంటావు.

## సమస్యని పరిష్కరించకుండా తప్పుల్ని చూపించడం

మనుషులు తప్పులు చేస్తారు. అయినా, సమాజంలో ఎవరో ఎక్కడో తప్పు చెయ్యడంవల్లనో, ఏదో పొరపాటు చెయ్యడం వల్లనో, ఒక విషయాన్ని సరిగ్గా నిర్వహించక పోవడం వల్లనో ఘర్షణ తలెత్తవచ్చు. తరచూ ఏం జరుగుతుందంటే బాధింపబడినవాళ్లు అక్కడకీ ఇక్కడికీ వెళ్ళి వాళ్ళకి జరిగిన చెడుని గురించి మాట్లాడడం వలన, అది తప్పు చేసిన వ్యక్తిని పరోక్షంగా అప్రతిష్టపాలు చేసే తప్పుడు ప్రచారం అవుతుంది. మరింతమంది ఈ సమాచారాన్ని అందించడం వలన అది పుకారు అవుతుంది. ఇదంతా, వాస్తవానికి సమస్యను పరిష్కరించకుండా, సమాజంలో గొడవలను పెంచి, విభజనను కలిగిస్తుంది. మరోవైపు, అటువంటి పరిస్థితులలో ఏం చెయ్యాలో లేఖనాలు మనకు బోధిస్తాయి:

మత్తయి 18:15-17
15 మరియు నీ సహోదరుడు నీ యెడల తప్పిదము చేసిన యెడల నీవు పోయి, నీవును అతడును ఒంటరిగా నున్నప్పుడు అతనిని గద్దించుము. అతడు నీ మాట వినిన యెడల నీ సహోదరుని సంపాదించుకొంటివి.
16 అతడు వినని యెడల, ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతిమాట స్థిరపరచబడునట్లు నీవు ఒకరిద్దరిని వెంటబెట్టుకొని అతని యొద్దకు పొమ్ము.
17 అతడు వారి మాటయు వినని యెడల ఆ సంగతి సంఘమునకు తెలియజెప్పుము. అతడు సంఘపు మాటయు వినని యెడల అతనిని నీకు అన్యుని గాను సుంకరి గాను ఎంచుకొనుము.

మనుషుల తప్పులను బహిరంగంగా ఎత్తి చూపించి విషయాన్ని పరిష్కరించకుండా ఉండడానికి బదులుగా, లేఖనాల్లో చెప్పినట్టు చేసి క్షమ, దిద్దుబాటు, స్వస్థత వచ్చే దిశగా పని చెయ్యాలి.

స్థానిక క్రైస్తవ సంఘ సమాజాల్లో చెప్పిన చాలా వాటిని ఇతర సమాజాలకు కూడా అన్వయించవచ్చు.

పుకారుల్లో పాల్గొనే సమాజం చివరికి దానంతటికి అదే నాశనమౌతుంది.

గలతీ 5:15
అయితే మీరు ఒకనినొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు ఒకనివలన ఒకడు బొత్తిగా నశించి పోదురేమో చూచుకొనుడి.

## పనిచేసే చోట పుకారులు

మనలో చాలామంది మన జీవితంలోని ప్రధాన సమయాన్ని ఆఫీసుల్లో గడుపుతాం. మనం వారానికి ఐదు నుంచి ఆరు రోజులు పనిలో వుండి ప్రతి వారం మూడువంతుల సమయం

ఆఫీసుల్లో గడుపుతున్నాం. దురదృష్టవశాత్తు చాలామంది పనిచేసే చోట పుకారులు, చాడీలు, దూషణలు, వెన్నుపోటు, కొండెములు చెప్పడం చేస్తుంటారు. వాళ్ళు పై అధికారి, వాళ్ళ సహచరులు లేదా వాళ్లతో కలిసి పనిచేయవలసిన వారికి ఇవి చేస్తుంటారు. వాళ్ళు ఎవరో చేసిన ఏదో సంగతి గురించి తోటి ఉద్యోగస్తులతో పుకారులు సృష్టిస్తూ వాళ్ళకున్న మంచి పేరు పాడు చేయడం మొదలైనవి చేస్తుంటారు.

ఆఫీసుల్లో పుకారులు అనారోగ్యకరమైన పని చేసే వాతావరణానికి దారి తీస్తుంది. అది ప్రజలను మానసికంగా ప్రభావితం చేస్తుంది కాబట్టి వ్యక్తిగత లేక జట్టు పని తీరుని దెబ్బతీస్తుంది. చివరికి, పని వాతావరణం చాలా అసహ్యంగా మారి, ప్రజలు, ముఖ్యంగా మంచివాళ్ళు, దాన్ని విడిచిపెట్టి వేరేచోట ఉద్యోగం వెతుక్కుంటారు. వాళ్ళు విడిచిపెట్టడం వేతనం మంచిగా లేకపోవడం వల్లా, పని ఉత్తేజకరంగా లేకపోవడం వల్లా కాదుగాని కొంతమంది పుకార్లు చేస్తూ, పుకార్లు పుట్టించే వాళ్లవల్ల పని చేసే వాతావరణం బాధాకరంగా వుండడమే కారణం. తమ పని మీద దృష్టిని పెట్టే మంచి వాళ్ళు నిజానికి తమ సమయాన్ని శక్తిని పుకారులతో పోరాడడానికి, పుకార్ల మంటలను ఆర్పడానికి వెచ్చించటానికి ఇష్టపడరు. వాళ్ళకి చెయ్యడానికి మంచి పనులు చాలా ఉన్నాయి.

## సోషల్ మీడియా పుకారు

సోషల్ మీడియా కూడా పుకారుని వ్యాప్తి చేయడానికి చాలా వేగవంతమైన దారిని చూపించింది. కేవలం కొన్ని క్షణాల్లో, బటన్ నొక్కితే హానికరమైన పుకారు, లేక పుకార్లు చాలవేగంగా ఆన్ లైన్లో వ్యాపిస్తాయి. ఆన్ లైన్ లో పోస్ట్ చేసిన ఒకే వ్యాసం ద్వారా ఒక వ్యక్తి మంచి పేరుని దెబ్బ తియ్యవచ్చు.

## స్పందన

1. నువ్వు సామాజంలో, ఆఫీసుల్లో, సోషల్ మీడియా పుకారు బాధితుడివా? దీనివల్ల నువ్వు ఏవిధంగా ప్రభావితమయ్యావు?

# 3. పుకారుల వలన దుష్పరిణామాలు

కొన్ని హింసాత్మక చర్యలవలె పుకారు ఘోరమైన నేరంగా అనిపించకపోవచ్చేమో గానీ, మనపై, ఇతరులపై పుకారు ఎలాంటి తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందో మనలో చాలామంది గుర్తించలేదు. మనం ఇప్పటికే కొన్ని ప్రతికూల పరిణామాలు చెప్పుకొన్నప్పటికీ, మరి కొన్ని ఈ అధ్యాయంలో పరిశీలిద్దాం.

## పుకారు అనుత్పాదకమైంది, దానివలన సమయం వృధా అవుతుంది

మనుషులు పుకారు చెయ్యడంలో కొన్నిసార్లు గంటలు గడిచిపోతాయి. అందుకే అది "పనికిమాలిన చర్చ" అని పిలవబడింది. అది ఎటువంటి ఫలితమూ ఇవ్వదు. అది పూర్తిగా ఫలితం లేనిది. దానివల్ల సమయం వృధా అవ్వడమే కాకుండా చాలాసార్లు పుకారు చేసేవాళ్ళు భావోద్వేగ శక్తిని కూడా చాలా ఖర్చు పెడతారు, చివరికి నీరసించి పోతారు.

కొన్నిసార్లు మనుషులు, ముఖ్యంగా కష్టకాలంలో ఉన్నప్పుడు, భావోద్వేగాలను బయటికి వదలడానికో, పంచుకోవడానికో ఒక చికిత్సా విధానంగా పుకార్లు పుట్టిస్తుంటారు. ఒకరు సవాళ్లను పైకి మాట్లాడడాన్ని, బహిరంగంగా పంచుకోవడాన్ని మనం ఖచ్చితంగా అంగీకరిస్తాం; అయితే సరైన వాళ్ళతో మాట్లాడాలి, ఆరోగ్యకరమైన పద్ధతిలో మరో వ్యక్తిని కూల్చివేయకుండా, సమస్యకు ఒక పరిష్కారం దిశగా ప్రయత్నం చెయ్యాలి.

## ఒక వ్యక్తి కీర్తిని దెబ్బతియ్యడం ద్వారా, పుకారులు అతని వ్యక్తిత్వాన్ని చంపి వేయడం ద్వారా అతని నమ్మకాన్ని వమ్ము చేస్తుంది.

ఏ వ్యక్తిపై పుకారులు పుట్టించారో ఆ వ్యక్తి "చంపబడుతూ ఉండగా", అతని పేరు దెబ్బతింటూ ఉండగా, అతనికి తన గురించి తాను వివరణ ఇచ్చుకొనే అవకాశం ఉండదు. తప్పుడు సమాచారం విన్నవాళ్లు మరు నిమిషంలోనే ఒకరి వ్యక్తిత్వాన్ని గురించి ఒక నిర్ణయానికి వచ్చేసి తప్పుగా తీర్పు తీర్చవచ్చు, ఆ వ్యక్తి మీద నమ్మకాన్ని కోల్పోవచ్చు. కేవలం పుకారు ద్వారా తప్పుడు సమాచారం అందుకోవటం వల్ల ఆ వ్యక్తి ఎటువంటివాడో అనే విషయంలో తప్పుడు అవగాహనకు వచ్చేస్తారు.

సామెతలు 11:13
కొండెగాడై తిరుగులాడువాడు పరుల గుట్టు బయటపెట్టును. నమ్మకమైన స్వభావము గలవాడు సంగతి దాచును.

నువ్వు నమ్మకమైన స్నేహితుడివైతే, నీ స్నేహితునికి అండగా నిలబడతావు, అతని వైఫల్యాలను బయట పెట్టేసి అతని పరువు తియ్యడానికి, పేరు పాడుచెయ్యడానికి పూనుకోవు.

కొన్నిసార్లు ఎవరినో మొదటిసారి కలవడమే మీకు దిగ్భ్రాంతిని కలిగించవచ్చు; వాళ్ళు అప్పటికే మీ గురించి విని ఉంటారు, దురదృష్టవశాత్తు వాళ్ళు విన్నదంతా ప్రతికూలమైనదే. పుకారు నీకంటే ముందుగానే వెళ్ళి అప్రతిష్టను తెచ్చింది, నువ్వు అక్కడికి వెళ్లక ముందే నీ పేరుని పాడుచేసింది. కాబట్టి అప్పుడు ఆ వ్యక్తికి నిన్ను గురించి నిజంగా తెలుసుకొని నువ్వు ఎలాంటివాడవో తాజాగా అంచనా వేసుకొనేలా చేసేందుకు నీ ముందు పెద్ద పనే ఉంటుంది. కొన్నిసార్లు, ఈ విధమైన పని చేయాలన్న ఆలోచనే నిన్ను నైతికంగా బలహీనపరిచేదిగా వుండొచ్చు.

## పుకారు మనుషుల భావోద్వేగాల మీద ప్రభావం చూపుతుంది.

తప్పుడు సమాచారం పుకారు ద్వారా కారుచిచ్చులా వ్యాపించి, భావోద్వేగాల మీద పనిచేసి ఆందోళన కలిగించి మనుషులను నైతికంగా బలహీన పరుస్తుంది.

సామెతలు 25:18
తన పొరుగువాని మీద కూటసాక్ష్యము పలుకువాడు సమ్మెటను ఖడ్గమును వాడిగల అంబును పోలినవాడు.

సామెతలు 25:18 (పవిత్ర గ్రంథం)
తన పొరుగువాడి మీద తప్పుడు సాక్ష్యం పలికేవాడు దుడ్డుకర్ర, ఖడ్గం, పదునైన బాణం వంటివాడు

ఉదాహరణకు, మీ ఆఫీసుల్లో ఎలాంటి స్పష్టమైన సమాచారం లేకుండా వాస్తవాలు తెలియకుండా పుకార్లు చలామణి అవ్వడం వల్ల ఉదోగస్తులు నైతికంగా బలహీనపడవచ్చు. అది అనారోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించి మంచి ఉద్యోగస్తులు సంస్థనుండి వెళ్లిపోయేలా చేస్తుంది.

అదే విధంగా, క్రైస్తవ సంఘంలో కూడా విశ్వాసులు పుకారులు, చాడీలు, దూషణలు, కొండెములు చెప్పడం చేస్తూ ఉంటే, అది మనుషులను అటువంటి సంఘంలో భాగంగా ఉండడానికి ఇష్టం లేకుండా చేస్తుంది; వాళ్ళు చర్చ్ నుంచి బయటకు వెళ్లడమో లేక వదిలిపెట్టడమో చేస్తారు.

వ్యక్తిగతంగానైనా, ఆన్లైన్ లో నైనా వ్యక్తులను అవమానపరచడం ఒక వ్యక్తి మంచి పేరుని దాదాపు తక్షణమే నష్టపరుస్తుంది. మనుషులు కనికరం లేని పుకారులు, దూషణల వల్ల వారి భావోద్వేగాలు గాయపరచబడి తమ పేరుని, గౌరవాన్ని పోగొట్టుకుంటారు.

యువత భావోద్వేగాల మీద కూడా పుకారు చూపించే తీవ్రమైన ప్రభావాన్ని గురించి ఆలోచించాలి. ఈ రోజుల్లో, సోషల్ మీడియా ద్వారా స్నేహితులు క్లాస్ మేట్ లు, యువతను ఆన్ లైన్ లో బెదిరిస్తూ పుకారులు పుట్టిస్తూ, దూషిస్తూ కొంతమంది ఆత్మహత్యకు పాల్పడే స్థాయికి తీసుకెళ్తున్నారు. ఇది "సైబర్ బెదిరింపులు" అనే పదం కనుగొనే వరకు వెళ్లింది. దానిలో వేధించడానికి, బెదిరించడానికి, ఇబ్బంది పెట్టడానికి, మరో వ్యక్తిని లక్ష్యంగా చేసుకోడానికి సాంకేతికతను వాడడం జరుగుతుంది. ఇది చాలా తీవ్రమైన విషయం

(యువకులైన పిల్లలు వున్న తలిదండ్రులకు ఉపయోగపడే వెబ్ సైట్: http://cyberbullying.us/).

## పుకారు సంబంధాలను నాశనం చేస్తుంది

పుకారు, దూషణ, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం చాలా సార్లు సంబంధాలు తెగిపోడానికి దారి తీస్తుంది. మనుషులు వాళ్ళు విన్న అబద్ధాన్ని నమ్మినప్పుడు, వాళ్ళు బాధపడతారు. కోపము, చెడు ఆలోచనలు లాంటి భావాలు లోపలికి వస్తాయి మంచి సంబంధాలు పోతాయి.

లేఖనాలు ఏమి చెప్తున్నాయో పరిశీలించండి:

సామెతలు 16:28
మూర్ఖుడు కలహము పుట్టించును కొండెగాడు మిత్రభేదము చేయును.

సామెతలు 25:23
అట్లు చేయుట చేత వాని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు. యెహోవా అందుకు నీకు ప్రతిఫల మిచ్చును.

సామెతలు 26:20
పాతాళమునకును అగాధ కూపమునకును తృప్తి కానేరదు. ఆలాగున నరుల దృష్టి తృప్తి కానేరదు.

అపనమ్మకం, కలహాలు విత్తడం వలన స్నేహితులను వేరు చేయడానికి చిన్న చిన్న పుకారులు కారణం కావొచ్చు. సంబంధాలు నాశనం అవుతాయి. పుకారు తప్పుడు భావోద్వేగాలకు, చెడు భావాలకు ఆజ్యం పోస్తుంది. మనుషులు ఏదో ఒక పక్షం తీసుకోడానికి బలవంతం చేయబడడం వలన విడిపోతారు. ఇది ఆఫీసు ఉన్నచోటైనా, ఎటువంటి సమాజంలోనైనా జరగవచ్చు. శాంతిని, సామరస్యాన్ని కాపాడడం కోసం మనం అలాంటి పుకారులు ఆగిపోయేలా చూడాలి.

## స్పందన

1. మీరు ఆలోచించగలిగే పుకారు యొక్క కొన్ని ఇతర ప్రతికూల పరిణామాలు ఏంటి?
2. మీరు గమనించిన కొన్నినిజ జీవిత పరిస్థితులు, పుకారు వల్ల ప్రజలు మానసికంగా ప్రభావితం అవ్వడం ఎక్కడైనా గమనించారా? ఫలితం ఏంటి?
3. కొన్ని నిజ జీవిత పరిస్థితులలో పుకారులు సంబంధాలను నాశనం చేయడం మీరు గమనించారా? వచ్చిన ఫలితం ఏంటి? ప్రజలు సమాధానపడ్డారా, పుకారు కి ముగింపు తేగలిగారా? అలా జరిగి ఉంటే దాన్ని ఎలా చేయగలిగారు?

## 4. పుకారుల పట్ల దేవుని వ్యతిరేక వైఖరి

మనం ఇప్పటికే లేఖనాల్లో పుకారులు, చాడీలు, దూషణ, వెన్నుపోటు, కొండెములకు సంబంధించి ఏమైతే చూశామో వాటితోపాటు, పుకారు గురించి లేఖనంలో కొన్ని దేవుని తీవ్రమైన గద్దింపుల గురించి మనం చూద్దాం.

దేవుడు తన ప్రజలకు ఇచ్చిన పది ఆజ్ఞలలో ఒకటి ఏంటంటే:

నిర్గమ 20:16
నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు.

దీని అర్థం నీ పొరుగువాని గురించి అబద్ధాలు చెప్పకూడదు; తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదు, సృష్టించకూడదు.

దేవుడు తన ప్రజలు నిందించడాన్ని గద్దించాడు, ఆయన కల్పించుకొని తప్పుని సరిదిద్ది పరిస్థితులను చక్కదిద్దుతానని హెచ్చరించాడు.

కీర్తన 50:19-21
19 కీడు చేయవలెనని నీవు నోరు తెరుచుచున్నావు నీ నాలుక కపటము కల్పించుచున్నది.
20 నీవు కూర్చుండి నీ సహోదరుని మీద కొండెములు చెప్పుచున్నావు నీ తల్లి కుమారుని మీద అపనిందలు మోపుచున్నావు.
21 ఇట్టిపనులు నీవు చేసినను నేను మౌనినై యుంటిని అందుకు నేను కేవలము నీవంటివాడనని నీవనుకొంటివి. అయితే నీ కన్నుల యెదుట ఈ సంగతులను నేను వరుసగా ఉంచి నిన్ను గద్దించెదను.

అబద్ధ సాక్షిగా ఉండడం, ఇతరుల గురించి అబద్ధాలు చెప్పడం, సోదరుల మధ్యలో విభేదాలు నాటడం అనేవి దేవునికి హేయమైన విషయాలు.

సామెతలు 6:16-19
16 యెహోవాకు అసహ్యములైనవి ఆరు గలవు. ఏడును ఆయనకు హేయములు.
17 అవేవనగా, అహంకార దృష్టియు కల్లలాడు నాలుకయు నిరపరాధులను చంపు చేతులును
18 దుర్యోచనలు యోచించు హృదయమును కీడు చేయుటకు త్వరపడి పరుగులెత్తు పాదములును
19 లేనివాటిని పలుకు అబద్ధసాక్షియు అన్నదమ్ములలో జగడములు పుట్టించువాడును.

మనం ఇంతకు ముందు చూసినట్లుగా, ప్రజల మధ్య విభేదాలు లేదా అనైక్యతను విత్తే మార్గాల్లో ఒకటి  పుకారు, అబద్ధం. ఇది దేవుడు ద్వేషించే విషయం.

దూషకుడుని మూర్ఖుడు అంటారు. అలాగైతే పుకారు చెయ్యడం నిజంగా మూర్ఖమైన విషయం.

సామెతలు 10:18
అంతరంగమున పగ ఉంచుకొనువాడు అబద్ధికుడు. కొండెము ప్రచురము చేయువాడు బుద్ధిహీనుడు.

రోమా 1:28-32, పుకారులు, చాడీలను హత్య, అనైతికత మొదలైన వాటి జాబితాలో చేర్చింది.

రోమా 1:28-32
28 మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లక పోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను.
29 అట్టివారు సమస్తమైన దుర్నీతి చేతను, దుష్టత్వము చేతను, లోభము చేతను, ఈర్ష్య చేతను నిండుకొని, మత్సరము నరహత్య కలహము కపటము వైరమను వాటితో నిండినవారై
30 కొండెగాండ్రును అపవాదకులును, దేవద్వేషులును, హింసకులును, అహంకారులును, బింకములాడు వారును, చెడ్డవాటిని కల్పించు వారును, తలిదండ్రుల కవిధేయులును, అవివేకులును
31 మాట తప్పువారును అనురాగరహితులును, నిర్దయులునైరి.
32 ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయవిధిని వారు బాగుగ ఎరిగి యుండియు, వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించు వారితో సంతోషముగా సమ్మతించు చున్నారు.

"అలాంటి వాటిని ఆచరించేవాళ్ళు మరణానికి పాత్రులు" అనే హెచ్చరికలో పుకారులు పుట్టించేవారు, చాడీలు చెప్పేవాళ్లూ ఉన్నారు.

పుకారుకి వ్యతిరేకంగా దేవుని గంభీరమైన స్థానం అలాంటిది. స్పష్టంగా చెప్పాలంటే, పుకారులు పుట్టించడం పాపం. ఇది దేవుని ముందు నేరం.

దీని సారాంశం, పుకారులు, చాడీలు, దూషణ, వెన్నుపోటు, కొండెములు చెప్పడం వంటివాటిల్లో మనం ఏమాత్రం పాల్గొనకూడదు.

## స్పందన

1. బైబిల్ పుకారు, చాడీలు, దూషణ, వెన్నుపోటు, కొండెములు చెప్పడం వంటి పాపాల విషయం ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, విశ్వాసులు ఇంకా వీటిలో ఎందుకని పాల్గొంటున్నారు?

## 5. పుకారులను ఎలా నియంత్రించాలి?

మన చుట్టూ ఉన్న ప్రజలు పుకారులు పుట్టించడం, దూషించడం, చాడీలు చెప్పడం, వ్యాప్తి చేయడం వంటి పనులలో వున్నప్పుడు మనం ఏం చెయ్యొచ్చు? మనం అటువంటి వాటికి బాధితులమైనప్పుడు ఏం చెయ్యాలి? మన గురించి వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారం వలన వచ్చిన అపఖ్యాతి, కలిగిన మానసిక గాయం మరియు ఇతర ప్రభావాలకు మనం ఎలా స్పందించాలి? వాటిని ఎలా నియంత్రించాలి?

### పుకారుని అధిగమించండి

మొదటిగా, మనలో ప్రతి ఒక్కరం మన క్రమశిక్షణలో భాగంగా, వ్యక్తిగతంగా ఏ విధమైన పుకారులోనూ  పాల్గొనమని ఒక ధృడమైన ఎంపిక చేసుకోవాలి. మనం అంత తక్కువ స్థాయి సంభాషణలకు, పనులకు దిగజారం. ప్రజలు పుకార్లు వ్యాప్తి చేస్తున్న చోట, పరిస్థితులలో మనం అనుకోకుండా కనిపించినప్పుడు కూడా, మనం వాటిలో పాల్గొనం, పుకారు చెయ్యం.

కీర్తన 34:13
చెడ్డ మాటలు పలుకకుండ నీ నాలుకను కపటమైన మాటలు పలుకకుండ నీ పెదవులను కాచుకొనుము.

కీర్తన 39:1
నా నాలుకతో పాపము చేయకుండునట్లు నా మార్గములను జాగ్రత్తగా చూచుకొందును. భక్తిహీనులు నా యెదుట నున్నప్పుడు నా నోటికి చిక్కము ఉంచుకొందు ననుకొంటిని.

కీర్తన 139:4
యెహోవా, మాట నా నాలుకకు రాక మునుపే అది నీకు పూర్తిగా తెలిసి యున్నది.

మనల్ని మనం అదుపులో ఉంచుకొని, దేవునికి వ్యతిరేకంగా పాపం చేయడానికి నిరాకరిస్తాం. మనం గుసగుసలాడుకున్నా దానిని దేవుని నుండి దాచలేమని మనకు తెలుసు!

ఒకరి ముందు చెప్పనిదాన్ని వాళ్ళు లేనప్పుడు చెప్పొద్దు. వాళ్ళు లేనప్పుడు ఎలా చెప్తారో, వాళ్ళ సమక్షంలో చెప్పేది కూడా అలాగే ఉండాలి.

ఎవరి విషయాల్లోనైనా ఆయాసపడకుండా, విరోధం లేకుండా నీ హృదయాన్ని నిర్మలంగా ఉంచుకో. ఎల్లప్పుడూ ప్రేమలో నడవాలనే ఉద్దేశించు. అలా ఉంటే, నువ్వు ఇతరులను కించపరచి, హాని లేక నాశనం చేసే చెడ్డ మాటలను పలకవు.

మత్తయి 15:19
దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు అబద్ధ సాక్ష్యములు దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును.

రోమా 13:9

ఏలాగనగా వ్యభిచరింపవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలవద్దు, ఆశింపవద్దు అనునవియు, మరి ఏ ఆజ్ఞయైన ఉన్న యెడల అదియు నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను వాక్యములో సంక్షేపముగా ఇమిడియున్నవి.

ప్రతీకారం తీర్చుకోడాన్ని నిరాకరించు. నువ్వు పుకారుని వ్యాపింపజేస్తూ పుకారుపై గెలవలేవు.

## సాధ్యమైతే ప్రేమగా ఎదుర్కోండి

సాధ్యమైన చోట, పుకార్లు తప్పుడు సమాచారాన్ని మొదలుపెట్టిన వ్యక్తితో లేక పుకారులు వ్యాపించడంలో నిమగ్నమైన వ్యక్తులతో ఆ విషయాన్ని పరిష్కరించండి. పుకారుని వ్యాప్తిజేయడం వలన జరుగుతున్న హానిని వారు చూడగలిగేలా ప్రేమగా సహాయం చేయండి.

ఈ విషయంలో పుకారు చేయకుండా దీనిలో పాల్గొన్న వ్యక్తి(ల)తో నేరుగా అసలు సమస్యను పరిష్కరించి దానిని అధిగమించేందుకు ప్రోత్సహించండి.

## దానికదే చచ్చిపోనివ్వండి

పుకారుకు ఆజ్యం పోయకండి. పుకారుని చనిపోవడానికి అనుమతించండి. అటువంటి పరిస్థితులలో ఎంత తక్కువ చెప్పితే అంత మంచిది. ఎక్కువమంది దానిలో పాత్ర తీసుకోడానికి నిరాకరించడంతో ఆ కథ చివరికి దానికదే చనిపోతుంది.

సాధ్యమైనప్పుడు, ఆ వ్యక్తి లేక పరిస్థితి గురించి సానుకూల విషయాలు మాట్లాడడం ద్వారా పుకారుని ఎదిరించడానికి ఎంచుకోండి.

ప్రజలకు ఆ యా విషయాల్లోని మంచిని చూడడానికి సహాయపడండి. పుకారులు, సగం నిజాలు అసంపూర్ణ సమాచారం లేదా తప్పుడు సమాచారం మీద ఆధారపడి ఉంటాయి.

కాబట్టి విషయాల్లోని మంచిని గురించి మాట్లాడడం ద్వారా, మనం వ్యాప్తి చెందుతున్న సగం సత్యాలను ఎదుర్కొంటాం.

## ప్రార్థించు, క్షమించు, విడుదల చెయ్యి

నువ్వు దూషణ, పుకారుల బాధితుడవైతే, ప్రార్థించు. ప్రభువే నీ రక్షణకు వస్తాడు.

కీర్తన 31:13-16
13 అనేకులు నా మీద దురాలోచనలు చేయుచున్నారు. నాకు ప్రాణహాని చేయుటకు యోచించుచున్నారు.
వారు గుసగుసలాడుట నాకు వినబడు చున్నది. నలుదిశలను నాకు భీతి కలుగుచున్నది.
14 యెహోవా, నీయందు నమ్మిక యుంచి యున్నాను -నీవే నా దేవుడవని నేను అనుకొనుచున్నాను.
15 నా కాలగతులు నీ వశములో నున్నవి. నా శత్రువుల చేతిలో నుండి నన్ను రక్షింపుము. నన్ను తరుమువారి
నుండి నన్ను రక్షింపుము.

16 నీ సేవకుని మీద నీ ముఖకాంతి ప్రకాశింపజేయుము. నీ కృపచేత నన్ను రక్షింపుము.

ప్రజలు నిన్ను గురించి పుకారులు సృష్టించి, వాటిని వ్యాప్తి చేసినప్పుడు, అది నిన్ను గాయపరుస్తుంది. ఇది బాధాకరమైనది. నీ బాధను, గాయపు అనుభూతులను దేవునికి ప్రార్ధనలో విడుదల చెయ్యి. ఈ విషయం గురించి దేవునితో మాట్లాడు. నీ హృదయాన్ని, భావాలను ఆయన దగ్గర కుమ్మరించు.

ఇది చేస్తున్న వాళ్లవైపు క్షమాపణను విడుదల చెయ్యి. వాళ్ళు ఏమి చేస్తున్నా వాళ్ళను ప్రేమించడానికి ఎంచుకో. వాళ్ళు చేస్తున్న దాని వెనుక ద్రోహం, పగ ఇతర తప్పుడు ఉద్దేశాలు ఉండవచ్చు. కానీ నువ్వు ఇంకా వాళ్ళని దేవుని ప్రేమతో ప్రేమించాలని ఎంచుకో. నువ్వు ఎప్పటికీ వాళ్ళని క్షమించి విడిచిపెట్టు, నీ రక్షణ, నిర్దోషత్వ నిరూపణ కోసం దేవుని వైపు చూడు.

"వినుచున్న మీతో నేను చెప్పునదేమనగా -మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును ద్వేషించువారికి మేలు చేయుడి, మిమ్మును శపించువారిని దీవించుడి, మిమ్మును బాధించువారి కొరకు ప్రార్ధన చేయుడి" (లూకా 6:27,28).

## మన సమాజాన్ని పుకారులు లేని ప్రదేశంగా చేద్దాం

పుకారు, చాడీలు, దూషణ, వెన్నుపోటు, కొండెములు చెప్పడం ఏ మాత్రం సహించలేని సమాజంగా ఉందాం. అప్పుడే అవి ఏవీ మన మధ్య ఉండవు! పుకారు దేవుని అందమైన సంఘాన్నికలవరపెట్టి, ఉక్కిరిబిక్కిరి చేసే కలుపు మొక్క. ఆయన తోటని కలుపులేనిదిగా చేసే సంస్కృతిని సృష్టించి, స్వీయ క్రమశిక్షణను అలవరచుకుందాం.

## స్పందన

1. నువ్వు ప్రస్తుతం ఏమైనా ప్రత్యేకమైన పరిస్థితి(లు) ఎదుర్కొంటూ, అక్కడ పుకారు, దూషణ, చాడీలు చెప్పడం లాంటి వాటిని గెలవాల్సిన అవసరత ఉందా? నీ పరిస్థితి(లు)ని గెలవడానికి నువ్వు ప్రత్యేకంగా చేయగలిగిన కొన్ని విషయాలు ఏంటి?

# 6. ప్రార్ధన

## ఒప్పుకోలు, పశ్చాత్తాప ప్రార్ధన

*పరలోకమందున్న ప్రియమైన తండ్రీ, నా మాటలు గురించి నేను జాగ్రతగా ఉండలేదని ఒప్పుకొంటున్నాను. నేను, తెలిసి కొన్నిసార్లు, తెలియకుండా మరి కొన్నిసార్లు పుకారులు వ్యాపింప చేశాను, దూషించాను, ఇతరుల గురించి చెడుగా మాట్లాడాను. నేను పుకార్లు వ్యాప్తి చేయడంలో, ప్రజల ప్రతిష్టను దెబ్బతీయడంలో దోషిని. నేను చేసిన తప్పుకు పశ్చాత్తాపపడుతున్నాను. దయచేసి నన్ను క్షమించి ప్రభువైన యేసు క్రీస్తు రక్తంతో పరిశుభ్రపరచమని అడుగుతున్నాను. పుకారులను సృష్టించే జీవన శైలిని విడిచిపెడుతున్నాను. అలాగే, దయచేసి నా నాలుకను నియంత్రించు. తద్వారా నేను పుకారు, దూషణ, ఇతరుల గురించి చెడుగా మాట్లాడడం చెయ్యకుండా ఉండగలను. నీ సహాయానికై నా వందనాలు. యేసు నామంలో, ఆమెన్.*

## పుకారుల వలన గతంలో గాయపడినవారి కోసం ప్రార్ధన

*ప్రియమైన తండ్రీ, నీవు నన్ను ప్రేమిస్తున్నావు, నా విషయం శ్రద్ధ చూపుతున్నావు కాబట్టి నేను నీ ముందు నా హృదయాన్ని కుమ్మరిస్తున్నాను. నీకు నా అంతరంగంలోని ఆలోచనలు, భావాలు తెలుసు. నా గురించి (వ్యక్తుల పేర్లు లేక పరిస్థితులు ఇక్కడ రాయండి) వ్యాపింపజేసిన పుకారులు, చెడ్డమాటలు, అపవాదుల విషయంలో నా హృదయం గాయపడిందని నీకు తెలుసు. నా గాయాలను, భావాలను నీ దగ్గరకు తెస్తున్నాను, వాటిని స్వస్థపరచి నా బాధను తొలగించు. నా ప్రభూ, నా భావోద్రేకాలను, జ్ఞాపకాలను స్వస్థపరచు. పరిశుద్ధాత్మ శక్తితో, ప్రేమించడానికి ఆయన నాకిచ్చే శక్తితో నన్ను బాధపరచిన వారిని నేను క్షమిస్తున్నాను. నాలో కుమ్మరించబడిన దేవుని ప్రేమను వారికి విడుదల చేస్తున్నాను. నా పక్షంగా నీవు దైవికంగా పూనుకొని ఆయా పుకార్లు, అపవాదులు, చెడ్డ మాటల ద్వారా నను పొందిన నష్టం నుండి నన్ను విడిపించు. నీ కరుణ కటాక్షంతో నాపై కృప చూపు. నీ చేతితో నన్ను పైకి లేపు. నేను నిన్ను చూస్తున్నాను, నా కళ్ళు నీమీద మాత్రమే ఉన్నాయి. తండ్రీ, నా బ్రతుకులో నువ్వు చేసిన పనికి వందనాలు. యేసు నామంలో ఆమెన్!*

## ఎక్కడైతే పుకారుల మధ్యలో ఉన్నవారి కోసం ప్రార్ధన

*ప్రియమైన తండ్రీ, నా హృదయాన్ని నీ వద్ద కుమ్మరిస్తున్నాను ఎందుకంటే నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు, నా మీద శ్రద్ధ కలిగి ఉన్నావు. నా లోలోపలి తలంపులు, భావనలు నీకు తెలుసు. నన్ను గురించిన పుకారు, దూషణ, పుకార్లు (ఇక్కడ ఆ వ్యక్తుల పేర్లు లేక ఆ పరిస్థితులు పేర్కొనండి) వ్యాప్తి చేస్తున్నందు వలన నేను గాయపడి, బాధపడుతున్నానని నీకు తెలుసు. నేను నా బాధను, భావోద్వేగాలను నీ వద్దకు తీసుకొచ్చాను; నా బాధను నయం చేయమని అడుగుతున్నాను. పరిశుద్ధాతుని యొక్క బలంతో, ప్రేమించడానికి ఆయన ఇచ్చే శక్తితో, నన్ను బాధ పెట్టినవాళ్ళని నేను క్షమిస్తున్నాను. నా హృదయంలో కురిపించ బడిన దేవుని ప్రేమను వారికి విడుదల చేస్తున్నాను. నువ్వు నా తరుపున దైవికంగా జోక్యం చేసుకొని ఈ పుకార్లు, దూషణలను ఆపి నీ దయ నన్ను ఆవరించేట్టు చేయమని అడుగుతున్నాను. నా జీవితానికి గౌరవాన్ని ఇవ్వు, నీ చెయ్యి చాచి నన్ను పైకి లేపు. నేను నిన్ను చూస్తున్నాను, నా కళ్ళు నీమీద మాత్రమే ఉన్నాయి. తండ్రీ, నా బ్రతుకులో నువ్వు చేసిన పనికి వందనాలు. యేసు నామంలో ఆమెన్!*

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, ''ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు'' పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ *apcwo.org/give* లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# FREE PUBLICATIONS

- A Church in Revival*
- A Real Place Called Heaven
- A Time for Every Purpose
- Ancient Landmarks*
- Baptism in the Holy Spirit
- Being Spiritually Minded and Earthly Wise
- Biblical Attitude Towards Work
- Breaking Personal and Generational Bondages
- Change*
- Code of Honor
- Divine Favor*
- Divine Order in the Citywide Church
- Don’t Compromise Your Calling*
- Don’t Lose Hope
- Equipping the Saints
- Foundations (Track 1)
- Fulfilling God’s Purpose for Your Life
- Gifts of the Holy Spirit
- Giving Birth to the Purposes of God*
- God Is a Good God
- God’s Word—The Miracle Seed
- How to Help Your Pastor
- Integrity
- Kingdom Builders
- Laying the Axe to the Root
- Living Life Without Strife*
- Marriage and Family
- Ministering Healing and Deliverance
- Offenses—Don’t Take Them
- Open Heavens*
- Our Redemption
- Receiving God’s Guidance
- Revivals, Visitations and Moves of God
- Shhh! No Gossip!
- Speak Your Faith *
- The Conquest of the Mind
- The Father’s Love
- The House of God
- The Kingdom of God
- The Mighty Name of Jesus *
- The Night Seasons of Life
- The Power of Commitment*
- The Presence of God
- The Redemptive Heart of God
- The Refiner’s Fire
- The Spirit of Wisdom, Revelation and Power*
- The Wonderful Benefits of speaking in Tongues
- Timeless Principles for the Workplace
- Understanding the Prophetic
- Water Baptism
- We Are Different*
- Who We Are in Christ
- Women in the Workplace
- Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at apcwo.org/books. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to bookrequest@apcwo.org

*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (apcwo.org/sermons), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2.4,5, హెబ్రీ 2.3,4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్‌సైట్ www.apcwo.org/locations. చూడండి, లేక contact@apcwo.org. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. ''పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము'' అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

''ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును'' (అపో.కా. 10:43).

''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు'' (రోమా 10:9).

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.

## ఆల్ పీపుల్స్ చర్చ్
## బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

మేము అందించే కోర్సులు

సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు
డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు
బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ apcwobiblecollege.org ని దర్శించండి.

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్ థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా) ద్వారా గుర్తింపు పొందినది

DOWNLOAD THE FREE APP!

*Search for*
"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

పుకారులు, చాడీలు, అపవాదులు, వెన్నుపోట్లు, అనేవి సాధారణంగా ఆయా వ్యక్తులపై, సమాజాలపై, మనం పని చేసేచోట, ఇతర సామాజిక స్థాయిల్లో వాటి ప్రతికూల పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసుకోకుండానే ప్రజలు వ్యాపింప జేస్తుంటారు. అతి చిన్నవిగా అనిపించే ఈ పుకారులు వ్యక్తులను గాయపరుస్తాయి, సమాజాలను విచ్ఛిన్నం చేస్తాయి, మనం పని చేసే ఆఫీసులు, సంస్థలలో పరిస్థితులు ప్రతికూలంగా మారిపోయి ఉత్పాదకతను కోల్పోతాయి. పుకారు అనేది ఒక కలుపు మొక్క దానిని వెంటనే తొలగించకపోతే అది ఒక అందమైన తోట మొత్తాన్ని పాడు చేస్తుంది. ఈ చిన్న పుస్తకం ఆ అంశం మీద చేయబడిన ఆధ్యాత్మిక బోధను మనకు అందించి అలాంటి జీవన శైలిని వదిలించుకోడానికి సహాయం చేయడమే కాక పుకారులతో ఏవిధంగా వ్యవహరించాలో కొన్ని ఆచరణాత్మకమైన సూచనలు చేస్తుంది. ఈ పుస్తకం ఆయా సంస్థలు తమ ఆఫీసుల్లో ఒక ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పుకోనేలా, విద్యా సంస్థలు విద్యార్థులతో స్నేహ పూర్వకమైన, సహాయకరమైన సంబంధాలు కలిగి ఉండేలా, సమాజాల మధ్య నివసించే వ్యక్తులు ఒకరితో ఒకరు ప్రేమపూర్వకంగా, బాధ్యతా యుతంగా వ్యవహరించేలా సహాయ పడుతుందని నా నమ్మకం. పుకారులు నశించును గాక!

ఆశిష్ రాయిచూర్


**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org